## మాజీ ప్రభుత్వ విప్‌కు పరామర్శ



మాజీ ప్రభుత్వ విప్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

కామారెడ్డి, జూన్ 13 : ఇటీవల కామారెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అస్వస్థకు గురై యశోద దవాఖానలో చికిత్సపొంది హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. బీఆర్‌ఎస్ కామారెడ్డి పట్టణ నాయకులు శుక్రవారం వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనను కలిసిన వారిలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, మాసుల లక్ష్మీనారాయణ, సంగిమోహన్, లద్దూరి కృష్ణ యాదవ్, పట్టణ యువత అధ్యక్షుడు చెలిమల భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి

బాన్సువాడ రూరల్, జూన్ 13 : బాన్సువాడ మండలంలోని తిర్మలాపూర్ గ్రామ శివారులో బైక్ పైనుంచి పడి మోతీలాల్(48) మృతి చెందిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకున్నది. బాన్సువాడ ఎస్సై మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్‌నగర్ మండలం, గిర్ని తండాకు చెందిన మోతీలాల్.. పని నిమిత్తం స్వగ్రామం నుంచి బుడ్మి గ్రామానికి మోటర్ సైకిల్‌పై వస్తున్నాడు. ఒక్కసారిగా మోటర్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో మోతీలాల్‌కు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య దేవసోత్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

## విద్యుత్ అధికారులకు కొత్త ఫోన్ నంబర్లు

మాచారెడ్డి, జూన్ 13 : మండలంలోని విద్యుత్ అధికారుల నంబర్లు మారినట్లు ట్రాన్స్‌కో ఏఈ తిరపతిరెడ్డి తెలిపారు. మాచారెడ్డి ఏఈ నంబర్ 8712482152, సబ్‌ఇంజినీర్ 87124 82153, చుక్కాపూర్ సబ్‌స్టేషన్ 8712482143, సోమార్‌పేట సబ్‌స్టేషన్ 8712482144, ఎల్లంపేట సబ్‌స్టేషన్ 8712482145, లచ్చాపేట సబ్‌స్టేషన్ 8712482148, చుక్కాపూర్ లైన్‌మన్ 8712482146, లచ్చాపేట లైన్‌మన్ 8712482147, మాచారెడ్డి లైన్‌మన్ 8712482150, ఎల్లంపేట లైన్‌మన్ 8712482151, మాచారెడ్డి లైన్ ఇన్‌స్పెక్టర్ 8712482149 కేటాయించినట్లు తెలిపారు. ఈ నంబర్లను ఆయా సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

## బస్సుల వివరాల కోసం ఫోన్ నంబర్ల ఏర్పాటు

ఖలీల్‌వాడి, జూన్ 13 : నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, కామారెడ్డి డిపోల అన్ని ప్రాంతాలకు బస్సుల వివరాల కోసం ఫోన్ నంబర్లను ఏర్పాటు చేశామని రీజినల్ మేనేజర్ జ్యోత్స్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మూర్‌కు చెందిన వారు 7382843133, బోధన్ - 9849500725, నిజామాబాద్ -9959226022, బాన్సువాడ - 9491105706, కామారెడ్డి-7382843747 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



లచ్చాపేటలో విద్యార్థులకు దుస్తులు అందజేసిన ప్రధానోపాధ్యాయుడు, చైర్మన్



బోర్లంలో విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

- పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం
- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ

నాగిరెడ్డిపేట/ లింగంపేట/ పెద్దకొడప్‌గల్/ నిజాంసాగర్/బాన్సువాడ రూరల్/మాచారెడ్డి/కామారెడ్డి/కామారెడ్డి రూరల్/ బిచ్కుంద, జూన్ 13 : జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవికి పూజ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, నాయకులు కలిసి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తున్నదని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్, గోపాల్‌పేట పాఠశాలల్లో ఎంఈవో భాస్కర్‌రెడ్డి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. చీనూర్ పాఠశాల హెచ్‌ఎం వాసుదేవరావు, ఉపాధ్యాయుడు కిష్టయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు. లింగంపేట మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఎంఈవో షౌకత్ అలీ తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు. పెద్దకొడప్‌గల్‌లోని ప్రభుత్వ పాఠశాల, పిట్లం మండలంలోని రాంపూర్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్కులు, పలకలు ఎంఈవోలు ప్రవీణ్ కుమార్, దేవీసింగ్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని సూచించారు. నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట పాఠశాలలో ఎంఈవో తిరుపతి రెడ్డి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సురేందర్ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన అనంతరం ప్రసాదం పంచిపెట్టారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు వెంకట్‌రాం రెడ్డి, లాల్‌సింగ్, సీహెచ్.బాలచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని బోర్లం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్‌ను ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణితో కలిసి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్నదని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులతోపాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందిస్తున్నదని చెప్పారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి మండలంలోని లచ్చాపేట గ్రామంలో ఉన్న జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భవాని, ఏఎంసీ డైరెక్టర్ మక్బూల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని నర్సన్నపల్లిలో బడిబాటలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని కొత్తగా అడ్మిషన్లు పొందిన మొదటి తరగతి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అనిల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొన్నాల సంధ్య, ఉపాధ్యాయులు సుధారాణి, రాజయ్య, శిరీష, యమున, స్థానిక నాయకులు ఆకుల రవికుమార్, కొత్తూరి పెద్దసాయిలు, నిట్టు గంగాధర్ రావు, బక్కన్నగారి రాజు, మామిండ్ల అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉగ్రవాయిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, అధికారులు

కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి పాఠశాలలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో నాగవేందర్, ఎంఈవో ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. బిచ్కుంద మండలంలోని గుండెనెమ్లిలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పుల్కల్ ప్రభుత్వ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆనంద్‌కుమార్‌తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు నాగభూషణం, వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.





అచ్చంపేటలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈవో తిరుపతిరెడ్డి, నర్సన్నపల్లిలో ఉపాధ్యాయులు..



రాంపూర్ పాఠశాలలో..

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



కోమలంచలో దరఖాస్తును పరిశీలిస్తున్న తహసీల్దార్ సవాయిసింగ్

లింగంపేట/ నిజాంసాగర్, జూన్13: గ్రామీణ ప్రాంతాల్లోని భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాడ్వాయి తహసీల్దార్ శ్వేత తెలిపారు. తాడ్వాయి మండలంలోని సోమారాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో తహసీల్దార్ సవాయిసింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సులను భూ సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ నరేందర్‌రెడ్డి, నాయకులు నాగభూషణం గౌడ్, ఖాలిక్ పాల్గొన్నారు.



సోమారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్వేత

## దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, జూన్ 13 : కామారెడ్డిలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న డే వాచ్‌మెన్ పోస్టునకు ఒప్పంద ప్రాతిపదికన పని చేసేందుకు అర్హులైన పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి ఉన్న పురుష అభ్యర్థులు దరఖాస్తులను దళితవాడలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ బస్తీ దవాఖాన పక్కన జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో సమర్పించాలని పేర్కొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహానికి విరాళం

కామారెడ్డి, జూన్ 13 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహానికి శుక్రవారం టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రూ.70 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘానికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోల్ల మహేశ్, కార్యదర్శి చెట్కూరి ప్రణీత, నాయకులు జీర్ల మహేశ్, దేవయ్య, మహేశ్, మధు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వృద్ధుడు మృతి

నాగిరెడ్డిపేట, జూన్ 13: మండలలోని మేజర్‌వాడి గ్రామానికి చెందిన బాల్‌లింగం (67) పాముకాటుతో మృతిచెందినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బాల్‌లింగం కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి భోజనం చేసి పడుకున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో తనకు పాము కరిచిందని కుటుంబీకులకు తెలిపాడు. వెంటనే వారు చికిత్స నిమిత్తం మెదక్ దవాఖానకు.. అటునుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడి భార్య సిద్ధవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పాఠశాలకు ప్యూరిఫయర్ వితరణ



సబ్ రిజిస్ట్రార్ రవీందర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 13: మండలంలోని వెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25వేల రూపాయల విలువ చేసే వస్తుసామగ్రిని రవీందర్ శుక్రవారం అందజేశారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్‌లో సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన రవీందర్ ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామ జడ్పీ హెచ్‌ఎస్‌కు పోడియం, వాటర్ ప్యూరిఫయర్, బ్యాండ్ సెట్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అతడికి పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా దాత రవీందర్ మాట్లాడుతూ.. సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని గుర్తుచేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు, ఏపీసీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు బాపూరావు, సుధీర్, వెంకట్, నరేశ్, భార్గవి, అరుణ, సీఆర్పీ మహిపాల్, నాయకులు సాయిలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చర్యలు తప్పవు



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 13: ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని సీఐ రవీందర్‌నాయక్ హెచ్చరించారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హైదరాబాద్ – బాన్సువాడ రోడ్డుపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు వందల వాహనాల పెండింగ్ చలాన్లను కట్టించారు. రూ.లక్ష వరకు జరిమానా వసూలు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలపై వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్, ప్రొబేషనరీ ఎస్సై అరుణ్, జిల్లా స్పెషల్ పోలీస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో కొండ చిలువ కలకలం

బిచ్కుంద, జూన్13: బిచ్కుంద ప్రభుత్వ దవాఖానలో కొండ చిలువ సంచారం కలకలం రేపింది. దవాఖాన ఆవరణలో నుంచి గదుల్లోకి పాము రావడంతో రోగులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది స్పందించి దానిని కొట్టి చంపారు.

# ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం రావాలి



లింగంపేటలో అక్షర స్వీకారం చేయిస్తున్న అధికారులు



నాగిరెడ్డిపేట మండలం గోపాల్‌పేటలో..

**గ్రామాల్లో 'అమ్మకు అక్షరాభ్యాసం'**

లింగంపేట/ నాగిరెడ్డిపేట/ బీబీపేట్/ బిచ్కుంద, జూన్13: వయోజనులైన ప్రతి ఒక్కరికీ చదవడం రాయడం రావాలని లింగంపేట ఎంపీడీవో నరేశ్ సూచించారు. లింగంపేటలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. అక్షరాస్యత శాతం పెంచడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం చామంతి శ్రీనివాస్, హెచ్‌ఎం వహీద్ సిద్దిఖీ, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్, సీసీ మోహర్‌తోపాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని గోపాల్‌పేటలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రభాకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. చదువుకోని మహిళలకు ఉల్లాస్ పథకం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జగదీశ్, సీసీ దత్తు, నారాయణ, అకౌంటెంట్ రాజు, వయస్సుతో సంబంధం లేకుండా చదవడం, రాయడం నేర్చుకోవాలని దోమకొండ మండల ప్రత్యేకాధికారిణి జ్యోతి అన్నారు. దోమకొండలో అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా వయోజన విద్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చదువుకుంటేనే జ్ఞానం పెరుగుతుందన్నారు. 15 ఏండ్లు దాటిన వయోజనులకు చదవడం, రాయడం నేర్పాలని, నిరక్షరాస్యులను ఉల్లాస్ యాప్‌లో నమోదు చేసి పది మందికి ఒక వలంటీర్‌ను నియమించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో విజయ్‌కుమార్, ఏపీఎం రాజు, గ్రామ సంఘం అధ్యక్షులు, వయోజనులు, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.అంగన్‌వాడీ కార్యకర్త అర్చన తదితరులు పాల్గొన్నారు. జుక్కల్ మండలంలోని చిన్నఏడ్గిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో తిరుపతయ్య అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం సత్యనారాయణ, ఉపాధ్యాయుడు హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్**

నాగిరెడ్డిపేట, జూన్ 13: వానకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డీఎల్పీవో సురేందర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరిగారు. పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీరు. వీధి లైట్ల ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శి వనజను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని చక్కటి విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



లింగంపల్లి కలాన్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న డీఎల్పీవో సురేందర్

## మల్లూర్ అమ్మాయికి గిన్నిస్ బుక్‌లో చోటు

- 3,783 మందితో కలిసి సామూహిక నృత్య ప్రదర్శన
- సాయిసహస్రకు సర్టిఫికెట్ అందజేసిన నిర్వాహకులు



సాయిసహస్ర

నిజాంసాగర్, జూన్ 13: ఒకేసారి 3,782 మంది కళాకారులు ఏడు నిమిషాలపాటు లయబద్ధంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి గిన్నిస్ బుక్‌లో చోటు సాధించారు. ఇందులో నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీలత-నాగరాజు దంపతుల కుమార్తె సాయిసహస్ర కూడా ఉన్నది. ఆమె శుక్రవారం గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నది. దీంతో స్థానికులు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 2023 డిసెంబర్ 24న భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో జనూత శబ్దం అనే అంశంపై 3,782 మంది కళాకారుల ఏడు నిమిషాల నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నది. 2020 ఫిబ్రవరి 2న చెన్నైలోని త్యాగరాయ చారిటబుల్ అధ్వర్యంలో 1,183 మంది కళాకారులతో నిర్వహించిన ప్రదర్శన రికార్డును అధిగమించారు. గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించినట్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పర్యవేక్షకుడు రుషనాథ్ ప్రకటించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కళాకారులకు గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కూచిపూడి మాస్టర్ కారుణ్య కత్యాయన్ గీత, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గరేత్ వ్యైఎన్ ఒవెన్, శేర్‌లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, హైపర్ ఆది జబర్దస్త్ యాక్టర్ కోల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రికార్డు సాధించిన సాయిసహస్రపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# నిల్వ నీటితో అనారోగ్యం

- ప్రజలు శుభ్రత పాటించాలి
- ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలి



సూచనలిస్తున్న ఎల్లారెడ్డి బల్దియా కమిషనర్ మహేశ్‌కుమార్

ఎల్లారెడ్డి రూరల్/బాన్సువాడ రూరల్/ లింగంపేట, జూన్ 13: నిల్వ ఉన్న నీటితో అనారోగ్యం బారిన పడుతారని వైద్య సిబ్బంది సూచించారు. వంద రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే – డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎల్లారెడ్డిలోని 7,12వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ మహేశ్‌కుమార్ స్థానిక వైద్యారోగ్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రతీ ఫ్రైడేను డ్రైడేగా నిర్వహించాలని సూచించారు. నిల్వ నీటిలో పెరిగే లార్వా ఎలా ఉంటుందో వివరించారు. ఆయనతోపాటు హెల్త్ ఆఫీసర్ గోవింద్‌రెడ్డి, మున్సిపల్, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు ఉన్నారు. గ్రామస్తులు ప్రతి శుక్రవారం నిల్వ ఉన్న నీటిని పారబోసి, డ్రైడేను పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని హన్మాజీపేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్ అన్నారు. వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండడంతో లార్వా పెరిగి దోమల బెడద ఎక్కువవుతుందని తెలిపారు. తినే ముందు తప్పని సరిగా సబ్బుతో చేతులు కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పాత టైర్లు, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకుడు మంథని సామెల్**



మాట్లాడుతున్న మంథని సామెల్

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 13: ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా పర్యవేక్షకుడు మంథని సామెల్ తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. 30 ఏండ్ల క్రితం స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించినట్లు తెలిపారు. జూలై 7వ తేదీ న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించాలని ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులకు సూచించారు. ఎల్లారెడ్డి పట్టణంలో సమావేశం నిర్వహించారు. శివానందం, కంతి పద్మారావు, యాదగిరి, రాజు, మానయ్య, దాసు, సాయిలు, బాలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.